# సమాధానములు - విజేతలు

# Solutions & Winners

## పద'చదరంగం' సమాధానములు - చెక్'ఆటకట్టు'

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 వే | యి | 2 ప | 3 డ | 4 గ | లు | | 5 ల |
| స | | 6 డ | వు | ఆ | | 7 జా | య |
| 8 వి | 9 న | తి | ప | త్రం | | | ము |
| | చ | | ర | | 10 ని | 11 ధ | |
| | 12 కే | 13 లు | | 14 భు | వ | న | 15 ము |
| 16 బు | తు | వు | లు | | 17 ము | వ్య | ద్ర |
| 18 జు | డు | ద్వి | | 19 పా | రా | య | ణ |
| వు | | 20 గు | ణ | కా | ర | ము | |

### పద'చదరంగం' విజేతలు

ఈ సారి పదచదరంగంలో భార్యకు పర్యాయపదం (7 అడ్డం) 'జాయ' అనేది చాలా మందికి తెలియలేదు. తప్పులు లేకుండా సమాధానములు ఎవరూ పంపలేదు. ఒక తప్పుతో పంపినవారి పేర్లు క్రింద గమనించండి. ఈసారి బహుమతికి ఎవరినీ ఎంపిక చేయలేదు.

1. ఎన్. చంద్రశేఖర్, కరీంనగర్.
2. శొంఠి శారద, కాకినాడ.
3. టి. అనూప్, తూర్పుగోదావరి జిల్లా.

## సమస్యల'తోరణం' - సమాధానములు

1. 99.

**పరిష్కారము:** విజేతను కనుగొనడానికి, 99 మంది ఆటగాళ్ళు ఓడిపోవాలి. వారిలో ప్రతి ఒక్కరూ ఓడిపోవాలంటే కనీసం ఒక మ్యాచ్ ఆడాలి. కనుక, విజేతను కనుగొనడానికి కనీసం 99 మాచ్‌లు ఆడాలి.

2. **పరిష్కారము:** ఆ తోటమాలి 5 అడుగుల కట్టెతో మూడు సార్లు కొలిచి, 15 అడుగుల పొడవును తాటిపై గుర్తించి, తరువాత 7 అడుగుల కట్టెతో కొలిచి 7 అడుగుల పొడవును తగ్గిస్తే, 8 అడుగుల పొడవు తాడు మిగులుతుంది.

3. 119.

**పరిష్కారము:** సమస్యలో తెలిపినట్లుగా 5 చే భాగించగా 4 శేషము రావాలి అంటే, ఆ సంఖ్యలు 14, 24, 34 మొదలైన సరిసంఖ్యలు లేదా 19, 29, 39 మొదలైన బేసి సంఖ్యలు అవ్వాలి. కాని, 2తో భాగించినపుడు 1 శేషము రావాలి. అనగా ఆ సంఖ్యలు 19, 29, 39 మొదలైనవాటిలో ఉండాలి. ఆ సంఖ్య 7 తో భాగించబడాలి. కావున 49, 119 మొదలైన సంఖ్యలలో ఒకటి కావాలి. 119ని 2 తో భాగించిన 1 శేషము, 3 తో భాగించిన 2 శేషము, 4తో భాగించిన 3 శేషము, 5 తో భాగించిన 4 శేషము, 6తో భాగించిన 5 శేషము, 7 తో భాగించిన శేషము 0 వచ్చును.

4. 23.

**పరిష్కారము:** ఈ సమస్యను సాధించడానికి వెనుకనుండి ముందుకు వెళ్ళాలి. చివరలో 2 లడ్లు మిగిలినవి. సురేష్ అంతకు ముందు మిగిలిన లడ్లునుండి సగము మరియు అర్ధభాగము తీసికొన్నాడు. అనగా సురేష్ 3, మిగిలినవి 2, కావున సురేష్ తీసికొనక ముందు 5 లడ్లు ఉన్నవి. నరేష్ 6 తీసికొని, 5 వదలి పెట్టెను. అనగా నరేష్ తీసికొనక మందు 11 లడ్లు ఉన్నవి. రమేష్ తాను 12 లడ్లు తీసుకొని, 11 వదలిపెట్టెను. అనగా ప్రారంభములో మొత్తము 23 లడ్లు ఉన్నవి.

5. 961.

**పరిష్కారము:** 961కి వర్గమూలము 31. 961ని తిరగేస్తే, 169 వస్తుంది. 169కి వర్గమూలము 13. ఇక్కడ 31 ని తిరగేస్తే 13 వస్తుంది.

**సమస్యల'తోరణం' - విజేతలు** : 1. శారద శొంఠి, కాకినాడ. 2. టి. అనూప్, తూర్పు గోదావరి జిల్లా. 3. వాసంతి మాఘుపు, కాలిఫోర్నియా. 4. రవి భాగవతుల, చికాగో.

## చెప్పుకోండి చూద్దాం! - ఇదిగో మేమే చెప్పేస్తున్నాం!!

1. శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు ఆంధ్రా షేక్స్పియర్‌గా గుర్తింపు పొందారు.
2. శ్రీ జార్జ్ బెర్నార్డ్ షా "సీజర్ అండ్ క్లియోపాత్రా"ను వ్రాసారు.
3. జోగ్ జలపాతములు మైసూర్ దగ్గరలో, కర్ణాటక రాష్ట్రములోని షిమోగా అనే జిల్లాలో ఉన్నాయి.
4. పీసా టవరు ఇటలీలో ఉంది.
5. ఇండోనేషియా రాజధాని జకార్తా.
6. పిక్నోమీటరును ద్రావకముల సాంద్రత కనుగొనడానికి మరియు ద్రావకముల వ్యాకోచగుణకమును కనుగొనడానికి ఉపయోగిస్తారు. దీనివలన సాంద్రత తెలిసిన ద్రావకములను (పాదరసము, నీరు మొదలైనవి.) బట్టి వేరే ద్రావకముల సాంద్రతను ఖచ్చితముగా కనుగొనవచ్చును.
7. ఒక ఫర్లాంగు అంటే 220 గజములు లేదా 660 అడుగులు.
8. మాంగనీసు సంకేతము Mn.
9. శ్యామ్ బెనగల్ సినిమా రంగములో ప్రముఖ దర్శకుడిగా పేరుపొందారు.
10. కార్నర్ కిక్ అనే పదము ఫుట్‌బాల్ ఆటకు సంబంధించిన పదము.

**చెప్పుకోండి చూద్దాం! - విజేతలు** : 1. రవి భాగవతుల, చికాగో. 2. టి. అనూప్, తూర్పు గోదావరి జిల్లా. 3. వాసంతి మాఘుపు, కాలిఫోర్నియా.

### రామాయణముతో ముడిపడిన సామెతలు

**'రామాయణంలో పిడకలవేట'** అనేది మనకందరకూ తెలిసిన సామెత. అలాగే **'ఇంటిగుట్టు లంకకు చేటు'** అనేది కూడా. ఇలాంటి సామెతలు ఎవరు ఎక్కువ పంపితే, వారికి ఒక బహుమతిని ఇవ్వాలని సంఘమిత్ర నిర్ణయించింది. మీ ప్రయత్నం మొదలుపెట్టండి.